For Private Circulation Only

India ECHOES
ONE WORLD ONE HUMANITY

సంచిక 4, సంపుటి 2 మార్చి 2011

శ్రీ రామ చంద్ర మిషన్®

# చెన్నైలో సంక్రాంతి వేడుకలు





సంక్రాతిపండుగ రోజులలో ఆశ్రమానికి విచ్చేసే అభ్యాసీలతో చెన్నై మనప్పాకం ఆశ్రమం సందడిగా ఉంది. మాస్టర్ దేశవిదేశాలనుండి వచ్చిన అభ్యాసీల నడుమ కొన్ని వివాహాలు జరిపి నాట్రంపల్లి ఆశ్రమంలో, మణపాక్కం ఆశ్రమంలో నెలరోజుల శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న స్కాలర్లకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. తమిళంలో పేరుగాంచిన సినీ డైరెక్టర్, అభ్యాసీ అయిన సో. లింగుసామి తన సిబ్బందితో కలసి ఆశ్రమాన్ని, కాటేజీలో మాస్టర్ గారిని చిత్రీకరిస్తూ కనిపించారు. బాబూజీ మండపం వద్ద కూర్చుని కొందరు అభ్యాసీలతో మాస్టర్ మాట్లాడుతూ ఉండడాన్ని కూడా కొంత ఆయన చిత్రీకరించడం జరిగింది.

జనవరి 13 న మాస్టర్ వర్కింగ్ కమిటీ మీటింగ్ నిర్వహించి ఫంక్షనరీలతో ముఖాముఖీ మాట్లాడుతూ మిషన్ పనులను చేపట్టే కార్యకర్తలను సరైనవారిని ఎంపికచేసే అవసరాన్ని స్పష్టపరుస్తూ "సౌశీల్యత, విద్య కలవారిని నువ్వు ఎంపిక చేస్తే, నేను వారికి సామర్థ్యాలను అందిస్తాను అని బాబూజీ" తనతో అన్న మాటలను తెలిపారు.

జనవరి 15 నాడు బాబూజీ మెమోరియల్ ఆశ్రమంలో దాదాపు 4500అభ్యాసీలు 500 మంది పిల్లలు ఉన్నారు. ఉదయం మాస్టర్ సత్సంగం నిర్వహించిన తరవాత సో.ఆర్.చక్రపాణి మాస్టర్ పై తనకు గల ప్రేమను వ్యక్తపరస్తూ ఆకట్టుకునే విధంగా మాట్లాడారు. మాస్టర్ గారికి, ఆధ్యాత్మికతకు పోలిక ఉన్న తమిళంలోని పాత చిత్రాలలోని కొన్ని పాటలను ఉదహరించారు.

16 వ తేదీ మాట్టు పొంగల్ నాడు మాస్టర్ ఎల్లప్పుడూ సాంప్రదాయంగా విచ్చేసే ఆశ్రమ గోశాలకు వెళ్ళారు. సకల సౌభాగ్యాలతో విలసిల్లాలని రైతులు అలంకరించిన ఆవులను సందర్శించి అందరికీ శుభాకాంక్షలను అందించారు.

ఆ సమయంలోనే మాస్టర్ చాలా రోజుల తరవాత మరల తాను చేయబోతున్న విదేశాల ప్రయాణంలో భాగమైన దుబాయ్ పర్యటన ప్రయాణ ఏర్పాట్లకు సన్నాహాలు ప్రారంభించారు. జనవరి 19 ఉదయం ఆయన దుబాయ్ ప్రయాణమయ్యారు.





## దుబాయి

### దుబాయి 21, 2011 నాడు SMSF ధ్యానమందిర ప్రారంభోత్సవం

మిడిలీస్ట్ ప్రాంతంలో SMSF చరిత్ర పుటల్లో ఈ సందర్భం ఒక చారిత్రాత్మక సంఘటనగానూ అందరికీ గుర్తుండిపోతుంది. గతంలో 1994లో ఇక్కడ ఎప్పటికయినా ధ్యానమందిరం వస్తుందా అని ఎవరో మాస్టరును అడిగినప్పుడు "మీరు ధ్యానం చేసుకుంటూ, అందుకు కష్టించి పని చేసినప్పుడు ఆయన అనుగ్రహం వల్ల అది సాధ్యపడగలదు" అని సమాధానమిచ్చారు. మాస్టర్ అవిశ్రాంత ఏకాగ్రత, ప్రేమ, మార్గనిర్దేశాలతో గత ఇరవై సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి తరచూ ఆయన చేసిన పర్యటనల ఫలితమే ఇప్పుడిక్కడ సాధన చేస్తున్న 1500 అభ్యాసీలతో, 100 మంది ప్రిసెప్టర్లతో మిడిలీస్ట్ దేశాలలో మన మిషన్ కనిపిస్తోంది.

జనవరి 19, 2011 మాస్టర్ ఇక్కడకు చేరుకోగానే అందరూ ఆయనకు హృదయపూర్వక స్వాగతం పలికారు. అది భోజనసమయం అయినప్పటికీ అక్కడున్న అభ్యాసీలకు సిట్టింగ్ ఇవ్వడానికి ఆయన నిర్ణయించారు. 20వ తేదీ ఇరానీయన్ క్లబ్ ఆడిటోరియంలో చివరి సత్సంగాన్ని నిర్వహించి ఆరు సంవత్సరాల క్రిందట తాను ఇక్కడ నిర్వహించిన మొదటి సమావేశాన్ని గుర్తుతెచ్చుకున్నారు. తరువాత, కొన్ని సంవత్సరాలుగా వారందించిన సేవలను అభినందిస్తూ ఇరానీ క్లబ్ అధికారులకు జ్ఞాపికలను బహుకరించారు.

21 న మాస్టర్ న్యూ దుబాయ్ లో వేగవంతంగా రానున్న జుమేరా లేక్ టవర్స్ వద్ద నున్న కేంద్రాన్ని ప్రారంభించడానికి వెళ్ళారు. ఆశ్రమ కమిటీ సభ్యులు, UAE ప్రిసెప్టర్లు ఆయనకు స్వాగతం పలికారు. ధ్యాన మందిరాన్ని బాబూజీ మహరాజ్ కు అంకితమిస్తూ ఆయన గుర్తుగాఅక్కడొక స్మారక చిహ్నాన్ని ఆవిష్కరించారు. రిబ్బన్ కత్తిరించి అందమైన బ్యాక్ డ్రాపు ఆవిష్కరిస్తూ టీవీ తెరలపై తేజోవంతంగా

శ్రీ రామ చంద్ర మిషన్®

ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్



కనిపిస్తున్న మాస్టర్ గారిని సుమారు 1100 మంది అభ్యాసీలు టెర్రస్ వద్ద ఎంతో ఓపికగా వేచి చూస్తూ ఉన్నారు. మాస్టర్ ఆ భవనపు గోడలనలంకరించి ఉన్న సహజమార్గ మాస్టర్ల తెలిపిన సందేశాలను తిలకించారు.


సత్సంగం తరువాత, అభ్యాసీలు ఇప్పుడు వాళ్ళు తీసుకున్న సిట్టింగులో పొందిన దాని గూర్చి చాలా చెప్పవచ్చని పరిశీలనగా అన్నారు. ఈ ఆనందమయ సందర్భాన్ని పురస్కరించి ఆయన ఆ ప్రాంతంలో తన పర్యటనలను తెలుపుతున్న ఫోటోలతో కూడిన ఒక ఆల్బమ్ ను, అక్కడ ఇచ్చిన ఉపన్యాసాల DVD ప్రతిని జ్ఞాపికలుగా విడుదల చేశారు.

ఆయన పర్యటనలో పాకిస్తాన్, కువైట్, బహ్రైన్, ఒమాన్, ఇరాన్, సౌది, అల్జీరియా, ట్యూనీసియా, మరియూ ఈజిప్ట్ దేశాలు నుండి వచ్చిన అభ్యాసీల చిన్న చిన్న సమూహాలను కలుసుకున్నారు. ఈ సమావేశాల్లో మాస్టర్ గారు తనదైన శైలిలో సహజంగా, సున్నితంగా, సూక్ష్మంగా ఇచ్చే ఆదేశాలు ప్రేరణలుగా ఉండి అభ్యాసీలను ఆయన వైపుకు ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. పాకిస్తాన్ నుండి వచ్చిన ఇరవై అభ్యాసీల బృందంతో ఆయన చాలా సమయాన్ని గడిపారు. చాలా మందికి వారి భౌతిక సాన్నిధ్యంలో గడపడం ఇదే మొదటిసారి.

కొద్దిరోజులు మాస్టర్ అభ్యాసీల ఇండ్లకు పెళ్ళడం, సిట్టింగ్ ఇవ్వడం లేదా విశ్రాంతి తీసుకోవడం, ఆధ్యాత్మిక విషయాలపై మాట్లాడడం, లేదా కొన్ని జ్ఞాపకాలను నెమరువేసుకోవడం చేస్తూ ఎప్పుడూ అభ్యాసీల అంతరంగాలపై పనిచేస్తూ వారిని ఆహ్లాదపరచారు. మాస్టర్ మార్కెట్లో అలా పెళ్ళి తిరిగిన సందర్భాలు రెండు మూడు కూడా ఉన్నాయి. అక్కడ వాతావరణాన్ని ప్రజలను తన ప్రేమపూర్వక సాన్నిధ్యంతో కదిలించారు. కేవలం ఆయన మాత్రమే చేయగలరు ఈ కార్యాన్ని.

మానవాళి ఏకత్వానికై నిర్మించిన SMSF నూతన ధ్యాన మందిరం ఒక ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. దీనిని నొందినదిగా జాతి, కుల, మత, వర్ణ, వివక్షల్లేకుండా అందరూ దీనిని ఉపయోగించుకోవలసినదని గుర్తు






చేసారు; అంతేగాక రాబోవు తరాలవారిలో వ్యక్తిగత శాంతిని, సామూహిక సామరస్యాన్ని పెంపొందించగలదని చెప్పారు.

మాస్టర్ సందేశాల్లోని ఆణిముత్యాలు:

- "సరళంగా కనిపించేదేదీ అంత తేలికైనది కాదు, అలాగే క్లిష్టంగా కనిపించేది కూడా అంత కష్టమైనదీ కాదు, అది ఏదీ కాదు!" అని బాబూజీ తరచూ అంటుండేవారు.
- మాస్టరును ఒక సోదరి ఇలా అడిగింది: " మాస్టర్! నాకు మీ సహాయం కావాలి" అన్నది. అందుకాయన, " మనకందరకీ సహాయం అవసరమే, నేను సహాయం చేస్తాను. మీరు నాకు సహాయపడాలి, నేను మీకు సహాయపడాలి, అలా అందరమూ ప్రయాణిస్తాం. నేనిది హాస్యానికి చెప్పడంలేదు. నేను నవ్వుతాను గాని హాస్యమాడను. నేను గంభీరంగానే చెప్తున్నాను. నేను నీకు సహాయపడతానని వాగ్దానం చేస్తున్నాను, అలాగే మీరు కూడా నాకు సహాయపడాలి" అన్నారు.
- "మన సమావేశాలు విద్యనందించేవిగా గాక ప్రేరణను కలిగించేవిగా ఉండాలి".
- ఈ ప్రాంత ప్రజల జీవనవిధానం గురించి మాట్లాడుతూ "మార్పు వస్తోంది, నెమ్మదిగానైనా ఖచ్చితంగా వస్తోంది ....దానికి ప్రార్థన, సహనం అవసరం" అన్నారు.

## మాస్టార్ గారి ఉత్తరభారతదేశ సందర్శనం

28 జనవరి నుండి 13 ఫిబ్రవరి, 2011 వరకు

పది రోజుల దుబాయ్ (UAE) పర్యటన అనంతరం మాస్టర్ జనవరి 28న ఢిల్లీ వచ్చారు. 29న రెండు సత్సంగాలను నిర్వహించి 30వ తెదీ ఆదివారం గుడ్గావ్ చేరుకుని అక్కడ సత్సంగం నిర్వహించారు. సత్సంగం తరవాత అక్కడ కొత్తగా






ఏర్పాటు చేసిన ద్రోణాచార్యుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. భోజనానంతరం ఆయన తన కార్యాలయం నుండి బయటకు వచ్చి అభ్యాసీలడిగిన ప్రశ్నలకు సమాధానాలనిచ్చారు. ఫిబ్రవరి 1 న రెండు వివాహాలను జరిపి రోడ్డు మార్గం ద్వారా రుద్రపూరు కు బయలుదేరారు.

### లాలాజీ మహారాజ్ జన్మదినవేడుకలు – రుద్రపూర్

రుద్రపూర్ లో మాస్టార్ ఉదయం సత్సంగం 7.30 లకు తన కాటేజ్ లో నిర్వహించడం ఒక విలక్షణమైన సంఘటనగా చెప్పవచ్చును. ఆది గురువు పూజ్య లాలాజీ మహారాజ్ గారి జన్మదినాన్ని మాస్టర్ సమక్షంలో ఆయనకు ఏమాత్రమూ ఇబ్బంది కలగకుండా గడపడానికి దగ్గర సెంటర్ల నుండి సుమారు రెండు వందల మంది అభ్యాసీలు ఆనందోత్సాహాలతో అక్కడకు చేరుకున్నారు. సాయంత్రం 5 గంటల సత్సంగం తరవాత సో. గురుప్రీత్ కొన్ని భజనలను ఆలపించారు. మాస్టార్ గారికి ఆనందాన్ని కలిగిస్తూ కార్యక్రమం "ఆఫ్తాబే మర్ఫత్ " పాటతో ముగిసింది. సత్కోల్ హిమాలయ ఆశ్రమానికి వెళ్ళే ముందుగా మాస్టర్ రుద్రపూర్ లో విశ్రాంతి తీసుకున్నారు.

### నౌకుచియాతల్లో బస

ఫిబ్రవరి 4న మాస్టర్ నౌకుచియాతల్ కు బయలుదేరారు. అక్కడ తన ఆఫీసులో మరమ్మత్తులను చేయడాన్ని ఆయన మెచ్చుకున్నారు. అక్కడ తన బసను మరో రోజు పొడిగించుకున్నారు. తన ఆఫీసులో ప్రతీ రోజూ ఉదయం సాయంత్రం సత్సంగాలను నిర్వహించేవారు. దాదాపు 200 మంది అభ్యాసీలు క్రమశిక్షణతో బాల్కనీలోను, గదుల్లోను కూర్చుని సత్సంగాలకు హాజరయ్యేవారు. మరునాడు మాస్టర్ మాట్లాడుతూ "ఆనందం, బాధల గురించి మాట్లాడుతూ ఆనందం మనిషిని బలహీనపరిస్తే బాధలు మనిషిని శక్తివంతం చేస్తాయన్నారు. మన హృదయాలు పవిత్రంగా ఉంటే గనుక ఆధ్యాతిక సాధన చేయవలసిన అవసరంమేమిటని అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ "కేవలం పవిత్ర హృదయం ఒక్కటే ఉంటే చాలదు, అది కేవలం ప్రాథమికంగా ఉందవలసినది. మన హృదయాలు పవిత్రంగా మారిన తరువాత అక్కడ దివ్యత్వాన్ని ఉంచాల్సిన అవసరం ఉంది" అన్నారు. మాస్టర్ ఆదివారం సత్సంగాన్ని నిర్వహించి సత్కోల్ కు బయలుదేరారు.




### బసంత్ పంచమి – సత్కోల్

బాగోని రోడ్ల మీద చేసిన కఠిన ప్రయాణం తరవాత మాస్టర్ ఫిబ్రవరి 6 ఉదయం 11 గంటలకు సత్కోల్ చేరుకున్నారు. అనుమతి లేకుండా అక్కడకు వచ్చిన అభ్యాసిలను భోజనానంతరం వెళ్ళవలసినదిగా ఆదేశించారు. మాస్టర్ 7 వ తేదీన, 9 గంటలకు సత్సంగం నిర్వహించి రెండు వివాహాలు జరిపారు. లైబ్రరీ, సెమినార్ గదులను ప్రారంభించి, తన ఈ సందర్శనలోనే కనీసం ఒక సెమినార్ జరపాలని సూచించారు.

మాస్టర్ 8న ఉదయం 9 గంటలకు బసంత్ సత్సంగం నిత్వహించారు. ఆయన చాలాకాలం నుండి క్రమం తప్పకుండా బసంత్ ను సత్కోల్ లో జరుపుతున్నారు. సత్సంగం తరవాత ఆయనకు చాలా అలసటగా ఉన్నప్పటికీ మిషన్ ప్రచురణలు విడుదలయ్యేంతవరకూ కూర్చున్నారు. మేనేజ్మెంట్ సిద్ధాంతాలు అనే అంశంపై, నిర్వాహణలో నిష్ణాతుడైన ఒక అభ్యాసీ నిర్వహించిన సెమినార్ కు మాస్టర్ హాజరయ్యారు. గంటన్నర సేపు జరిగిన ఈ ప్రసంగం పట్ల మాస్టర్ చాలా సంతోషాన్ని వ్యక్తపరచారు. అది ఆయనను నూతనోత్తేజాన్ని కూడా ఇచ్చినట్లయ్యింది. తరువాత ఆయన తన ఆఫీస్ వరకూ నడచి వెళ్ళుతూ, దారిలోగల దేవదారు వృక్షాల పెరుగుదలను పరిశీలించారు. తరవాత ఆయన ఆఫీస్ సమీపంలో అందరితో కలసి పిక్నిక్ భోజనం చేసారు.

### నూతన ఆశ్రమ ప్రారంభం – హల్ద్వానీ

ఫిబ్రవరి 9న మాస్టర్ రుద్రపూర్ కు బయలుదేరారు. 11 ఉదయం నూతన ఆశ్రమాన్ని ప్రారంభించడానికి హల్ద్వానీ వెళ్ళారు. ఆశ్రమానికి దారితీసే మార్గమంతా ఆయన రాకను స్వాగతం పలుకుతున్నట్లుగా "పటకాలను" అలంకరించారు (ఈ ప్రాంతపు సాంప్రదాయపరమైన అలంకరణ). మాస్టర్ ఆశ్రమప్రారంభోత్సవ ఫలకాన్ని ఆవిష్కరించి రిబ్బన్ కత్తిరించి తన ఆఫీస్ గదిలోకి అడుగుపెట్టారు.









సంచిక 4, సంపుటి 2 మార్చి 2011

శ్రీ రామ చంద్ర మిషన్®

ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్




సాంప్రదాయబద్ధంగా రంగులతో కూడి ఉన్న దుస్తులను ధరించిన స్థానిక సోదరి అభ్యాసులు కొన్ని పాటలను పాడారు. మాస్టర్, బాబూజీ మహరాజ్ కు ప్రసాదాన్ని ఆర్పించారు. వంట గదిలో పొయ్యి వెలిగించిన తరవాత ఆయన దాదాపు 1200 మందికి సత్సంగాన్ని నిర్వహించడానికి వీలుగా నిర్మించబడిన వేదిక మీదకు బాల్కనీ గుండా వెళ్ళి సత్సంగాన్ని నిర్వహించారు. ఆ తరువాత ప్రసంగిస్తూ ఆశ్రమాలను కేవలం ఆధ్యాత్మిక ప్రగతికోసం మాత్రమే వినియోగించాలని అన్నారు. అభ్యాసీలు ధ్యానంలో తమకు కలిగిన అనుభవాలను చెప్తూండగా ఆయన ఎండలో కూర్చుని వింటూ ఉన్నారు. మధ్యాహ్న భోజనానంతరం ఆయన రుద్రపూర్ కు బయలుదేరారు.

### ఈ పర్యటనలో వారు పలికిన కొన్ని వాక్యాలు

❖మీరు కష్టించి పని చేసినప్పుడు, హృదయపూర్వకంగా పని చేసినప్పుడు, మీకు హాని చెయ్యడానికెవ్వరూ సాహసించరు.

❖నిర్ణయం తీసుకోవడానికీ, ఆ నిర్ణయాన్ని అమలు చేయడానికీ మధ్య ఉన్న శక్తే సంకల్పశక్తి. ఇది మెదడులో ఉన్న "సైనాప్స్" లాంటిది.

❖ఆచరణలో ఉన్న సంకల్పశక్తే క్రమశిక్షణ అంటే.

❖ప్రేమించటం ఇష్టం లేకపోవటం వేరు, ప్రేమించలేకపోవటం వేరు.

❖"చింత అనేది పెడత్రోవను పట్టిన ఆలోచనే" అని బాబూజీ అనేవారని, మాస్టర్ అన్నారు.

❖సంతోషం క్షణికమైనది, కానీ ఆనందమనేది అస్తిత్వం యొక్క స్థితి.

12 సాయంకాలం మాస్టర్ విదేశాలనుండి వచ్చిన అభ్యాసీలు ప్రదర్శించిన వేణువాదనని, పాటలను ఎంతో ఆసక్తితో ఆలకించారు. మరునాడు ఆదివారం ఉదయం సత్సంగాన్ని నిర్వహించి ఢిల్లీకి బయలుదేరి, దారిలో మొరాదబాద్ లో భోజనాని కోసం ఆగారు.



## జోధ్ పూర్ – మరువలేని సందర్శనం

మాస్టర్ చేపట్టిన సుదీర్ఘ ఆధ్యాత్మిక అద్భుత యాత్ర ప్రస్తుత ఘట్టంలో సుమారు పది సంవత్సరాల అనంతరం జోధ్ పూర్ కు విచ్చేసిన స్వల్పవ్యవధి సందర్శనం కూడా ఉంది. రాజస్థాన్ నుండి వచ్చిన సుమారు 3000 మంది అభ్యాసీలు ఈ ఎడారి ప్రాంతానికి ఇక్కడ నిర్మించిన ధ్యానమందిరం ఆధ్యాత్మిక ఒయాసిస్ లాంటి కానుకగా భావించారు.

ఫిబ్రవరి 15 న మాస్టర్ ఢిల్లీ నుండి విమానం ద్వారా చేరుకున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల తరువాత అవసరమైన ప్రకాశవంతమైన ఎండను తనతో తీసుకువచ్చారు. రుద్రపూర్ నుండి ఢిల్లీ వరకూ జరిపిన సుదీర్ఘ ప్రయాణం తరువాత కూడా ఆయన ఉత్సాహంగా కనిపించారు.

మాస్టర్ బయటకు రెండు సార్లు వచ్చి తమతో మాట్లాడినందుకు అభ్యాసీలు ఎంతో ఆనందించారు. మాస్టర్ అభ్యాసీలతో లాన్లో కూర్చుని చాలా సమయం వారితో ముచ్చటిస్తూ ఉన్నప్పుడు కాటేజ్ ప్రవేశద్వారాలు తెరిచే ఉన్నాయి. తన పాదాలకు నమస్కరించిన ఒక సోదరికి "ఇలా చేయడానికి మన పద్ధతిలో అనుమతి లేదని, మన చర్యల పర్యవసానాల గురించి ఆలోచించకుండా ఇలాంటి పనులు చేయకూడదని అన్నారు". పద్ధతికి విరుద్ధంగా ఉండేవారి కోసం, అభ్యాసీలను ప్రక్కదారి పట్టించేవారి కోసం మనం ప్రార్థన చెయ్యాలని ఆయన సూచించారు.

జోధ్ పూర్ ఆశ్రమాన్ని ప్రారంభించిన తరువాత ఫిబ్రవరి 16 న ఉదయం 9.15 గం. లకు నూతన ధ్యాన మందిరంలో సత్సంగం నిర్వహించారు. ఆ తరువాత సోదరి రంజనా మెహతా కొన్ని భజనలను ఆలపించారు. మాస్టర్ తన ఆఫీసుకు వెళ్ళి, కొద్ది సేపు అభ్యాసీలతో కూర్చుని ముచ్చటిస్తూ ఎండ వేడిమిని ఆస్వాదించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న పిల్లలను కలవడానికి సాయంత్రం బయటకు వచ్చారు.

ఫిబ్రవరి 17న మాస్టర్ సత్సంగానికి రాకుండా తన కోసం కాటేజీలో వేచి ఉన్న వాళ్ళ పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. మాస్టర్ వలంటీర్లు అందరికీ ఉదయం 11.30 గం.లకు సిట్టింగ్ యిచ్చారు. మాటల సందర్భంలో ఒకసారి అందమైన ప్రదేశాలను సందర్శించడం వంటి కార్యక్రమాల వలన అవి మన అహాన్ని మరింత పెంపొందిస్తాయే తప్ప, వాస్తవంగా వాటి వలన ఉపయోగంలేదని అన్నారు. ఆయన ఆ సాయంత్రం ఢిల్లీకి బయలుదేరారు.










For Private Circulation Only

సంచిక 4, సంపుటి 2 మార్చి 2011

శ్రీ రామ చంద్ర మిషన్®

ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్


## నూతన ప్రచురణలు





అవర్ సొల్వ్ధు యథెనిల్ – 3
తమిళం





హార్ట్ స్పీక్ 2006
కన్నడం



ట్రూత్ ఎటర్నల్
మళయాళం




కంప్లీట్ వర్క్స్ ఆఫ్ రామచంద్ర (లాలాజీ) లనీద 2
హిందీ




ది వండర్ ఫుల్ టెన్ అండ్ పై
స్పానిష్, డానిష్, ఇటాలియన్, జర్మన్
ఇంగ్లీష్, హిందీ, ఫ్రెంచ్, పోర్చుగీస్

మాస్టార్ బసంత్ సంధర్భంగా ఈ ప్రచురణలను విడుదల చేశారు.





హార్ట్ స్పీక్ 2008
మరాఠీ




హార్ట్ స్పీక్ 2008
గుజరాతీ




హార్ట్ స్పీక్ 2008
హిందీ




ప్రే ఫర్ ఛేంజ్
DVD సెట్

## ప్రకటనలు

### నూతన నియామకాలు

అజయ్ కుమార్ భట్టర్
ZiC, వెస్ట్ బెంగాల్(Zone 13)

మిసాల్ మెహతా
సెంటర్ మేనేజర్, కోల్కతా సెంటర్

దీపక్ సాహ్
CiC, హల్ద్వాని


అనిల్ సింగ్ బిష్త్
ఆశ్రమ్ మేనెజర్, హల్ద్వానీ

### మాస్టర్ గారి జన్మదిన వేడుకలు

పూజ్య గురుదేవులు తమ 85 వ జన్మదినాన్ని తిరుప్పూరులో 2011 జూలై 23–25 తేదీలో జరుపుటకు దయతో అనుమతించారు. ఇది భారతదేశంలో జాతీయ స్థాయిలో జరపబడే వేడుక. ఈ ఉత్సవంలో పాల్గొని మన ప్రియతమ గురువర్యుల సాన్నిధ్యంలో ఉండాలని అభ్యాసీలందరినీ ఆహ్వానించడమైనది.

## గతంలోకి...

బాబూజీ మలేషియా పర్యటన సంధర్భంలో ఆయన కొద్ది రోజులు చెన్నైలో ఉన్నారు. ఆ సంధర్భంగా మాస్టర్ డైరీ నుండి తీసిన కొన్ని వాక్యాలు...



ఆదివారం, ఏప్రిల్ 3, 1977:

మాస్టర్ ఉదయం 8 గంటలకు గాయత్రికి వచ్చారు. ఇతర కేంద్రాల నుండి వచ్చే అభ్యాసీలు పాల్గొనడానికి వీలుగా సత్సంగం సమయాన్ని ఉదయం 9 గంటలకు మార్చారు. నెల్లూరు సెంటర్ నుండి బస్సు నిండా మరో బృందం రావడంతో, ఇల్లంతా అభ్యాసీలతో నిండిపోయింది. గాయత్రిలో ఆ ఉదయం సుమారు అయిదు వందలమంది ఉంటారని అంచనా వేయడమైంది. పైన టెర్రస్, క్రింద హాలు, బయటి వరండా, నడిచే దారి సరిపడేంతగా అందరూ సర్దుకున్నారు. అంతటా బసంత్ పంచమి వాతావరణంలా ఉంది. మాస్టర్ తన గది నుండే ప్రాణాహుతి ప్రసారం చేసారు. అదొక అద్భుతమైన సిట్టింగ్.

సిట్టింగ్ తరవాత ఇడ్లీ, వడ, టీ, అరటి పళ్ళతో కూడిన బ్రేక్ఫాస్ట్ అభ్యాసీలందరికీ అందచేయడమైనది. ఇదంతా ఒక గంటన్నర సేపు కొనసాగింది. మాస్టర్ విశ్రాంతి దృష్ట్యా ఉదయం 11.30 కల్లా అందరూ వెళ్ళిపోయారు. మాస్టార్ మధ్యాహ్నం తేలికపాటి ఆహారంగా ఇడ్లీ, సాంబారు తిని విశ్రాంతి తీసుకున్నారు. అభ్యాసీలు మరలా మధ్యాహ్నం 4 గంటలకల్లా చేరుకున్నారు. ఇల్లాంతా మళ్ళా అభ్యాసీలతో నిండిపోయింది. ఒకరి తరువాత మరొకరుగా సహజమార్గం గురించి పై అంతస్తులో అలాగే క్రింద కూడా ప్రిసెప్టర్లు శ్రీ ఎస్.కె. రాజగోపాలన్, శ్రీ సి.ఎ.రాజగోపాలాచారి, శ్రీ వి.వెంకటపతి గార్లు మాట్లాడారు. తరువాత ప్రశ్నోత్తరాల సమావేశాలు కూడా జరిగాయి. సాయంత్రం 6.30 గం.లకు మాస్టర్ దాదాపు ఇరపై నిమషాలు సత్సంగాన్ని నిర్వహించారు. రాత్రి భోజనానంతరం మాస్టర్ బీసెంట్ నగర్ కు బయల్దేరారు. అందరికీ ఎంతో ఆధ్యాత్మిక లబ్ధిని, ఆనందాన్ని చేకూర్చిన రోజది. మాస్టరును చూడటానికి దూర ప్రాంతాల నుండి కూడా కొందరు వచ్చినందుకు మాస్టర్ చాలా ఆనందించారు. ఆంధ్రా నుండి మూడు బస్సుల నిండా వచ్చిన అభ్యాసీలు సాయంకాలం బయలుదేరినట్లుగానే బయట ఊర్ల నుండి వచ్చిన వాళ్ళు చాలా మంది కూడా తమ ఇళ్ళకు సాయంకాలమే బయలుదేరారు.

యాత్ర, వాల్యూం 2, బ్లోసమ్స్ ఇన్ ది ఈస్ట్.

సంచిక 4, సంపుటి 2 మార్చి 2011
శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్

# పూజ్య లాలాజీ మహరాజ్

## 139 వ జన్మదిన వేడుకలు

"ఆనందమనేది బయట ఎక్కడా లేదు. మన దృష్టిని నిలకడగా ఉంచడంలోనూ, మన స్వభావాన్ని స్థిరంగా ఉంచడంలోనూ, మనస్సును ఉపసంహరించుకోవడంలోనూ ఉంది. ఈ రహస్యాన్ని తెలుసుకున్నవారికి ఆనందాన్ని బాహ్యంగా వెతకవలసిన అవసరం ఉండదు."

– లాలాజీ మహరాజ్



జోద్ పూర్


బెంగుళూరు

మన మిషన్ ఆది గురువులు పూజ్య లాలాజీ మహరాజ్ 139 వ జన్మదిన వేడుకలు దేశమంతటా అన్ని సెంటర్లలో భక్తి, ప్రపత్తులతో జరుపుకున్నారు. దాదాపుగా అన్ని సెంటర్ల్లు ఉదయం 7.30 లకు సత్సంగంతో ఈ వేడుకను ప్రారంభించాయి. లాలాజీ జీవిత చరిత్ర వీడియోను, లాలాజీ మహరాజ్ గురించి మన మాస్టర్ మాట్లాడిన ప్రసంగాలు, "ట్రూత్ ఎటర్నల్" పుస్తకంపై చర్చలు, కొన్ని భజనల ఆలాపనలు, అభ్యాసీలు, పిల్లలచే ప్రదర్శించబడిన నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఓపెన్ హౌస్ సమావేశాలు, మరియు 2010 వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతుల ప్రధానాలు వంటి కార్యక్రమాలను అనేక సెంటర్లలో జరుపుకున్నారు. సాయంత్రపు సత్సంగముతో ఆరోజు కార్యక్రమాలు ముగిసినవి.


హుబ్లీ

ఈ కార్యక్రమాలే కాకుండా అలహాబాద్ (యూ.పి) లో, డా.వి.కె. అగర్వాల్ చే ఒక దంత-వైద్యశాలను ప్రారంభించడం జరిగింది. వ్యాస రచన పోటి విజేతలకు బహుమతులను అందించారు. ఇండోర్లో (ఎమ్.పి) సుమారు 800 మంది అభ్యాసీలు మిషన్ కొత్తగా తీసుకున్న స్థలంలో కలుసుకుని "నాలో నేను గుర్తించిన మార్పులు" అనే ఆత్మావలోకనం పై ఒక సదస్సును ఏర్పాటు చేసుకుని తమ అనుభవాలను అందరితో పంచుకున్నారు. విజయవాడ(ఎ.పి)లో ప్రసంగాలే కాకుండా, మాస్టర్ల భోదనల పై ఒక క్విజ్ ను ఏర్పాటు చేయగా సుమారు 400 మంది అభ్యాసీలు ఇందులో పాల్గొన్నారు. హైదరాబాద్ తూముకుంట ఆశ్రమంలో 2000 మంది అభ్యాసీలు "బితం ఎనీలింఫ నీడ బండడ ఫండడంఇబితినీని" అనే అంశంపై ఏర్పాటు చేసిన రూపకాన్ని తిలకించారు దీనికి తోడుగా "గురు పాదాభిషేకం' అన్న నృత్యప్రదర్శన ప్రేక్షకుల హృదయాలను కదిలించింది.


ఇండోర్

అంగుల్ (ఒడిసా) లో 120 మంది అభ్యాసీలు ప్రసంగాలను. లాలాజీ జీవిత చిత్రాన్ని, ఒక ఓపెన్ హౌస్ను, ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఢిల్లీలో, కోరికలు కలిగి ఉండడం నుండి కోరికలు లేకపోవడం వరకూ, మరియూ శరణాగతి ద్వారా సంస్కారాలను తొలగించుకుని వాటికి అతీతంగా వెళ్ళడాన్ని చూపే "లక్ష్య" మరియూ "కట్పుత్లి" అనే రెండు నాటికలను ప్రదర్శించారు.



లాల్పానియా

కర్ణాటకలో, చింపోలి, చిత్తాపూర్, వాడి, షాపుర్, మరియూ సేడం సెంటర్ల నుండి దాదాపు 350 అభ్యాసీలు గుల్బర్గా సెంటర్లో జరిపిన ఉత్సవాలలో పాల్గొన్నారు. దాదాపు 240 మంది అభ్యాసీలు సిర్సి, బేలూర్, ధార్వాడ్, కల్లూర్, గడగ్, నవనగర్, మరియూ హావేరి సెంటర్ వారు హుబ్లి సెంటర్లో పాల్గొన్నారు. "గరుడుని సందేహం" అనే రూపకాన్ని యువత బృందం అద్భుతంగా ప్రదర్శించారు. బెంగుళూర్ లో దాదాపు 1500 మంది అభ్యాసీలు "పరంధాం"లో చేరి మాస్టర్ల బోధనలతో, వారి ప్రసంగాలతో భండారా వాతావరణాన్ని నెలకొల్పారు. మంగళూర్ మరియూ కొల్లెగాల్ లో అభ్యాసీలు లాలాజీ మహరాజ్ భోధనలపై, వారి రచనలపై తమ దృష్టిని సారించారు.


హైదరాబాదు

జోద్ పూర్ (రాజస్థాన్) లో జైసల్మేర్ రోడ్డు పై గల 'కేరు' గ్రామంలో కొత్తగా తీసుకున్న ఆశ్రమ స్థలంలో ఈ ఉత్సవాన్ని జరుపుకున్నారు. గురు-శిష్యుల నడుమ గల ప్రేమను తెలిపే ఒక రూపకాన్ని ప్రదర్శించారు. గౌహాటి మరియూ టిన్సుకియా (అస్సామ్) లో "Observe, Obey and Emulate Him" అనే అంశం పై అభ్యాసీలు ప్రసంగించారు.

తిరునెల్వేలి(తమిళనాడు) లో సో॥ ఎ.పి దురై (Jt. Secretary) ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవానికి కన్యాకుమారి, పనగుడి, కొలియన్కులం, వడకాన్గులం, టూటికోరిన్, టెంకాశి, నాగర్కోఇల్, రాజపాళయం, కోవిలపట్టి, మరియూ, తోవలై, సెంటర్ల నుండి దాదాపు 250 మంది అభ్యాసీలు హాజరయ్యారు. ముగ్గురు సోదరీలు లాలాజీ రచనలపై, వారి జీవితం పై, వారి బోధనలపై సంక్షిప్తంగా మాట్లాడారు. తరువాత మాస్టర్ల భోదనలపై సామూహిక చర్చలు జరిగినవి. భోజనానంతరం అప్పటి కప్పుడు ఇవ్వబడిన అంశాలపై అభ్యాసీలు మాట్లాడటం జరిగింది.


మెంగుళూరు

## క్రొత్త కాంతి కేంద్రం – తంజావూరు

తమిళనాడులోని తంజావూరు మన మాస్టరు గారి స్వస్థలం. అక్కడ మన సంస్థకి ఒక ఆశ్రమం ఉండాలనేది వారి చిరకాల వాంఛ. ఎన్నో సంవత్సరాలు వెదికిన తరువాత అనువైన స్థలాన్ని తీసుకోగలిగారు. అది తంజావూరుకు 14 కి.మీల దూరంలో తిరువారూర్ రోడ్డులో ఉంది. ఇందులో మాస్టరు గారు కోరుకున్నట్లుగా, కొబ్బరి, మామిడి వంటి మొక్కలు పది ఎకరాల విస్తీర్ణంలో నాటి పెంచుతున్నారు.

దీనితో పాటు అభ్యాసీల కాలనీను కూడా ఇరవై ఎకరాల విస్తీర్ణంలో వృద్ధి చేస్తున్నారు. ఇందులో ఒక్కొక్క ఇంటి స్థలము 4000 చదరపు అడుగులు ఉండాలని, అందులో మొక్కలు పెంచుకోడానికి విశాలమైన చోటు ఉండాలని మాస్టరు గారి అభిలాష. ఈ స్థలంలో అవసరమైనంత నీరు ఉంది.

ఈ స్థలంలో రోడ్ల నిర్మాణం, నీటి వసతి, డ్రైనేజి మొదలైనవి ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా అభ్యాసీలు అక్కడ తొందరలోనే గృహనిర్మాణం చేపట్టి, ఆశ్రమ నిర్మాణంలో పాలుపంచుకోగలరు.





## స్ట్రెస్ మేనేజ్ మెంట్ ఒక వర్క్ షాప్, విశాఖపట్నం

ఫిబ్రవరి తొమ్మిదో తేదీన, ఐ.యన్.యస్. శాతవాహనలో, నావికులకు, ఆఫీసర్లకు ఒత్తిడి నియంత్రణపై కార్యక్రమం నిర్వహించారు. ఒకరోజు ముందుగానే కార్యక్రమంలో పాల్గొనే వారికి దానికి సంబంధించిన వివరాలను అందచేసారు. కార్యక్రమాన్ని సబ్ మెరైన్ ఆఫీస్–ఇన్–చార్జ్, సో.కమాండర్. శ్రీరాం అముర్ గారి స్వాగతోపన్యాసంతో ప్రారంభించారు. 'ధ్యానం ద్వారా స్ట్రెస్ మరియు టైం మేనేజ్ మెంట్' సో. వి.ఆర్.యస్. నాగశర్మ మాట్లాడారు. అందరికీ సహజమార్గ విధానాన్ని వివరించారు. సో. జి.వి. రవీంద్ర హిందీలో ఉపన్యసించారు. అనంతరం అతిథుల ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

సో. కె.యస్. సప్తముఖులు కార్యక్రమానికి విచ్చేసిన 150 మందిని విశాఖపట్నం అశ్రమాన్ని సందర్శించవలసిందిగా ఆహ్వానించారు. చాలామంది సహజమార్గ సాధనకు సుముఖత వ్యక్తం చేసారు. ఆసక్తి గలవారికి పరిచయాత్మక సిట్టింగులు ఇవ్వడం జరిగింది.



## వడోదరలో వి.బి.యస్.ఇ. కార్యక్రమం

"టీం నిర్మాణం" అనే అంశంపై, బరోడా హై స్కూల్, అల్కాపురిలో, ఆరు, ఏడు తరగతులలో నలభై ఐదు మంది విద్యార్థులకు, వడోదర వి.బి.యస్.ఇ. వాలంటీర్లు ఒక మూడు గంటల వర్క్ షాపు నిర్వహించారు. టీం నిర్మాణం ప్రాధాన్యతను ఆహ్లాదకరంగా వివరించేందుకు ఈ వర్క్ షాప్ నిర్వహించారు. నిబద్ధత, భాగస్వామ్యం, సహకారము, కమ్యునికేషన్ మరియు సమస్యలను పరిష్కరించుకోవడం వంటి అంశాలను సంబంధిత ప్రెజెంటేషన్ల ద్వారా వివరించారు.

సమస్యల నుండి తప్పించుకోవడం అనే అంశంపై ఇచ్చిన ప్రజెంటేషన్ అలరించింది. వస్తువులను గుర్తుంచుకోవడం, కమ్యునికేషన్ మీద చేసిన కార్యక్రమం ఇద్దరి మధ్య ఉండవలసిన కమ్యునికేషన్ ప్రాధాన్యతను వివరించింది. 'ఎంత గెలవగలిగితే అంత' ఆట సామూహిక లక్ష్యం, దానిని సాధించడానికి అవసరమైన సహకారాన్ని వివరించింది.

ప్రతి కార్యక్రమంలోను విద్యార్థులు ఎంతో ఉత్సుకతతో, లీనమై పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్కూలు వారు ఎంతగానో అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు అప్పుడప్పుడు నిర్వహించాలని, విద్యార్థులకు అవసరమైన ఇతర అంశాలను కూడా ఇందులో చేర్చి నిర్వహించాలనీ కోరారు.

## ప్రిఫెక్టు సమావేశం, నాట్రంపల్లి

జనవరి ఏడు–ఎనిమిది తేదీలలో తమిళనాడు నుండి విచ్చేసిన దాదాపు 55 మంది ప్రిఫెక్టులతో సమావేశం నిర్వహించారు. సో॥ఎ.పి దురై (జా.సెక్రటరి), సో॥ యస్. ప్రకాశ్ (జోన్–ఇంచార్జ్) ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సో॥ ప్రకాశ్, సెంటర్ల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను, క్రొత్త ప్రిఫెక్టులను ఎంచుకోవడంలో తీసుకోవలసిన సూచనలను వివరించారు. సంస్థ కోసం పనిచేస్తున్న అభ్యాసీల పట్ల మాస్టరుగారు శ్రద్ధ వహిస్తారని సో॥ ఎ.పి దురై వివరించారు. క్రొత్తగా ప్రిఫెక్టు కావాలనుకునేవారు మాస్టరు గారి సేవలో లీనమయ్యేలా నిరూపించుకోవాలని సూచించారు. సో॥ పెరుమాళ్ (డైరెక్టర్, క్రెస్ట్, బెంగుళూరు,) శిక్షణ యొక్క ఆవశ్యకతను వివరించారు. సో॥ యన్.యస్. నాగరాజ మాట్లాడుతూ సంస్థ పురోగతి, పెరుగుతున్న ఇబ్బందులు వివరించారు.

గోల్డెన్ సైలెన్స్ సమయంలో ఆత్మపరిశీలనకై సో॥ ప్రకాశ్ పది ప్రశ్నలను అందరికీ అందించారు. 'ఇతరులలో సౌశీల్య నిర్మాణాన్ని పెంపొందించడం ఎలా', 'హోమ్ గాదరింగ్స్, ఓపెన్ హౌస్ ల నిర్వహణలో కలిగిన అనుభవాలు', 'సహజమార్గం పట్ల ఉన్న అపోహలు–వాటిని తొలగించడం', 'సిట్టింగ్స్ ఇవ్వడంతో పాటు మాస్టరుగారి పనిలో మనం ఇంకేవిధంగా సహాయపడగలము', 'ఆదర్శవంతమైన అభ్యాసిని, ప్రిఫెక్టును నిర్ధారించడం ఎలా' వంటి అంశాలపై గ్రూప్ డిస్కషన్ జరిగింది. ప్రిఫెక్టులకు నిర్వహించిన రెండు ఆటలు చాలా నవ్వులు పంచాయి. తమలో బేధాలను తొలగించుకుని అందరూ కలిసి పనిచేయడానికి ఇదొక చక్కని అవకాశంగా ఉపయోగపడింది. ఐదుగురు అభ్యాసీలు మిగిలిన వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. క్రికెట్ ఆటతో కార్యక్రమం ముగిసింది.

సంచిక 4, సంపుటి 2 మార్చి 2011
శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్

## కాలేజీ విద్యార్థులకు ఉపన్యాసం, పాలక్కాడ్, కేరళ

సో॥ రవీంద్రన్ మరియు సో॥ మోహన్ దాస్ ఎ.కె లు, 2010 డిసెంబర్ 10 వ తేదీన పాలక్కాడ్ లోని, మన్నంపట్టలో గల వి.టి భట్టాత్రిపద్ కాలేజిలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 'ధ్యానము', 'ధ్యానము యొక్క ఆవశ్యకత మరియు దాని వలన కలిగే లాభాలు' అనే అంశాలు సహజమార్గంతో వివరించారు.

వ్యక్తిత్వ నిర్మాణంలో మరియు ఏకాగ్రత, దైనందిన జీవితంలో క్రమశిక్షణాభివృద్ధి వంటి విషయాలను ధ్యానం ద్వారా ఎలా సాధించవచ్చో సవివరంగా చర్చించారు. యువతశక్తి మరియు జీవితంలో లక్ష్యాన్ని నిర్ధారించుకోవడం అంశాలను సో॥ రవీంద్రన్ వివరించారు. విద్యార్థులు సంకల్పశక్తిని పెంపొందించుకుని, బద్ధకాన్ని వదిలి, వారి అహాన్ని తగ్గించుకోవాల్సిన ఆవశ్యకతను వారు స్పష్టీకరించారు.

ఏకాగ్రత, కోపాన్ని నియంత్రించడం వంటి అంశాల గురించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు సవివరంగా అందించడం జరిగింది. సో॥ వల్సకుమార్ గారి ముగింపు ఉపన్యాసంతో కార్యక్రమం ముగిసింది. వారి వివరాలను సంస్థలో చేరడానికి ఆసక్తి చూపినవారికి ఇవ్వడం జరిగింది.

## గ్రూప్ డిస్కషన్స్, మొరాదాబాద్

మొరాదాబాద్ ,యోగాశ్రమంలో ఫిబ్రవరి 6వ తేదీన ఒక పూర్తి రోజు కార్యక్రమం నిర్వహించారు. దాదాపు యాభై మంది అభ్యాసీలు 'సౌశీల్య నిర్మాణం' అంశంపై చర్చించారు. ఈ కార్యక్రమానికి సో॥ శ్రావణ్ సంధానకర్తగా వ్యవహరించారు. సౌశీల్య నిర్మాణానికి అవసరమైన చర్యల గురించి విపులంగా చర్చించారు. సో॥ రామ్, సోదరి నీలమ్, సో॥ అజిత్ లు ఈ కార్యక్రమాన్ని, ప్రశ్న–జవాబుల కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.

## ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్, బెంగుళూరు.

సంస్థ కార్యక్రమాలైన ఓపెన్ హౌస్ ల నిర్వహణ, వి.బి.యస్.ఇ., వెల్ కమ్ డెస్క్, అనౌన్స్ మెంట్స్, యూత్ ప్రోగ్రామ్స్, మొ. వాటి నిర్వహణకు ఔత్సాహికులైన అభ్యాసీలకు ఒక అవగాహన సదస్సు బెంగుళూరులో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో, ప్రేక్షకులతో మాట్లాడేటప్పుడు, మాట్లాడవలసిన విషయంపై అవగాహన, బాడీ లాంగ్వేజ్, స్వరగాంభీర్యం మొదలైన అంశాలపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమం మూడు నెలలపాటు, మూడు భాగాలుగా నిర్వహించారు. అందులో రెండు బణశంకరి ఆశ్రమంలో, మూడవది క్రెస్ట్ లోను నిర్వహించారు.

అనుభవజ్ఞులైన వక్తలు ఎన్నో విలువైన అంశాలను, వారి అనుభవాలను తెలియచేసారు. పాల్గొన్నవారందిరికీ కొన్ని అంశాలను ఇచ్చి వాటిపై ఐదు నుండి ఏడు నిమిషాల పాటు మాట్లాడించారు. దాని పట్ల మిగిలిన వారి ఫీడ్ బ్యాక్ తీసుకుని అవసరమైన చోట మెరుగుపరచుకోవలసిన అంశాలను వివరించారు. పాల్గొన్న వారందరూ తమకు ప్రావీణ్యం గల విభాగాలలో పనిచేయడం ద్వారా క్రెస్ట్ లో కార్యక్రమం ముగిసింది.

ఈ కార్యక్రమం ద్వారా అభ్యాసీలకు సంస్థలో జరిగే కార్యక్రమాలలో పాల్గొనేందుకు చక్కటి అవకాశం కలిగింది. ఇది వారి స్వీయ పురోభివృద్ధికి, మాస్టరుగారి కృప వలన సంస్థ పురోగతికి దోహదపడుతుంది.

## యువతపై దృష్టి సారింపు, హైదరాబాద్

హైదరాబాద్ జోనల్ ఆశ్రమంలో జనవరి 8 – 9 తేదీలలో 'యువత సమావేశం' జరిగింది. ఈ కార్యక్రమానికి 120 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. జోనల్ ఇంఛార్జ్ సో॥ అనంత్ మాట్లాడుతూ మనము భౌతిక జీవితంలో ఏమి చేసినా అది మన ఆధ్యాత్మిక గమ్యానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు.

'మిలన్ యూత్ వర్క్ షాప్', 'సెమినార్స్ ఇన్ చైనా', 'స్పిరిట్యువాలిటి ఇన్ న్యూ కల్చర్ ఆఫ్ హార్మనీ అండ్ బ్రదర్ హుడ్' వంటి సి.డిలను, వీడియోలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఇందులో పాల్గొన్నవారు కొన్ని ఆటలు ఆడి, వాలంటీర్ వర్క్ కూడా ఎంతో ఉత్సాహంగా చేసారు.

'జర్నీ ఇన్ టైం' అనే బాబూజీ జీవిత ఆధారంగా తీసిన చలన చిత్రం అందరి హృదయాలను కదిలించింది. సో॥ అనంత్, సోదరి మధుమతి, సో॥ శ్రీనివాసరావులు సాధనకు సంబంధించిన వివిధ సందేహాలను నివృత్తి చేసారు. మన సంస్థలో జరిగే వివిధ కార్యక్రమాలను, పాలనకు సంబంధించిన అంశాలను గురించి ఒక ప్రెజెంటేషన్ను సో॥ రఘు ప్రదర్శించారు. సంస్థ కార్యకలాపాల గురించి తెలియని వారికి ఇది చక్కటి అవకాశంగా ఉపయోగపడింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఆరు సత్సంగాలు కార్యక్రమంలో పాల్గొన్న వారికి అక్కడున్న ఆధ్యాత్మిక వాతావరణంలో మరింత లోతుగా నిమగ్నమవ్వడానికి చేయూతనిచ్చాయి.

'ఇన్వాల్వ్ టు ఇవాల్వ్' (పరిణతికై లీనమై పని చెయ్యి) అనే అంశంపై ఫిబ్రవరి 11 – 13 తేదీలలో పదిహేను మంది అభ్యాసీలకు ఒక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశాన్ని సో॥ అనంత్ వివరించారు. ఇందులో పాల్గొన్న వారిలో ప్రతి ఇద్దరు తమ తమ అనుభవాలను చర్చించుకునేవి, చిన్న చిన్న గ్రూపులుగా ఏర్పడి చర్చించుకునే అంశాలున్నాయి. పాల్గొన్న ప్రతి అభ్యాసీకి వ్యక్తిగత సిట్టింగ్, గ్రూప్ ప్రార్థన, ఇంకా ఆడియో–వీడియో కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి భోజనానంతరం చక్కటి చలనచిత్రాన్ని ప్రదర్శించారు.

పాల్గొన్న ప్రతి అభ్యాసీ దీని ద్వారా తమలో కలిగిన స్పష్టమైన మార్పులు, తమ ప్రగతికి తాము చేయవలసిన కృషి, పురోగతి చెందాలనే వారి తపనను వ్యక్తపరచారు. కార్యక్రమ చివరిలో వారి పురోగతికై వారి దృఢ సంకల్పం వారి ముఖాలపై స్పష్టంగా కనపడింది. ఈ రెండు కార్యక్రమాలకు చక్కటి ప్రతిస్పందన లభించింది. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలనే అభిప్రాయాన్ని వారు తెలియచేసారు.





## భువనేశ్వర్ లో ఔత్సాహిక సోదరీలు

2010 అక్టోబర్ నుండి భువనేశ్వర్ సెంటర్లోని సోదరీలు నెలకు ఒకసారి సమావేశమవుతున్నారు. ఇప్పటివరకు వారు నాలుగు సార్లు ఈవిధంగా కలుసుకున్నారు. వారి సమావేశాల్లో ఒక ప్రిసెప్టర్ సోదరి కూడా ఉంటారు. వారందరూ సహజమార్గంలోని ఒక అంశాన్ని తీసుకుని దానిగురించి వారి అభిప్రాయాలను, అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకుంటారు. ఆ అంశంపై వారికి ఏమైనా సందేహాలుంటే వాటిని ప్రిసెప్టర్ సోదరి ద్వారా తీర్చుకుంటారు. ఇప్పటివరకు జరిగిన నాలుగు సమావేశాలలో ధ్యానము, నిర్మలీకరణ, ప్రార్థన, ఆశ్రమం వంటి అంశాలు చర్చించారు. ఇటువంటి కార్యక్రమాలు సోదరీమణులతో నిర్వహించడం ద్వారా సాధనలోని మౌలికాంశాలు చర్చించుకుని, సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఉపకరిస్తున్నాయి. మెల్లగా ఇవి ఒక రోజు పూర్తి కార్యక్రమాలుగా పెంపొందించుకోవచ్చు అనే భావనను కలిగించాయి.

ఆదివారం సత్సంగ్ అనంతరం అల్పాహారం ప్రాముఖ్యతను గుర్తించిన ఈ సోదరిలు కిచెన్ ను తిరిగి ప్రారంభించారు.

మూడు నెలలుగా, ఒకరోజు పూర్తి కార్యక్రమాలలో చర్చల అనంతరం అరగంటసేపు నిశ్శబ్దాన్ని పాటిస్తున్నారు. తమ తమ సెంటర్లలో వలంటీర్ పనిచేయడం, పుస్తకాలు చదవడం, కళ్ళు తెరచుకుని నిశ్శబ్దంగా ఉండడం వంటివి నిర్వహించారు. ఈ కార్యక్రమం చాలా విజయవంతమయ్యింది. ఇటువంటి నిశ్శబ్ద కార్యక్రమాలు మరింతగా రావాలని అక్కడి అభ్యాసీలు కోరుకుంటున్నారు.

## "డైలీ రిఫ్లెక్షన్స్" పై చొరవ

'డైలీ రిఫ్లెక్షన్' అనేది మన సంస్థ రోజుకొక మాస్టరుగారి సందేశాన్ని అందించే ఉచిత ఈ-మెయిల్ సేవ. దీనికి సంబంధించిన వివరాలను తెలియచేసే ఒక పూర్తి రోజు కార్యక్రమాన్ని మధ్యప్రదేశ్ లోని విదిషాలో జనవరి 17న నిర్వహించారు.

ఇందులో నిశ్శబ్దం యొక్క వాణి, నిశ్శబ్దం, సమయం, సంస్కారం, ముద్రలు, సంస్థ, భగవంతుని అనుభూతి చెందడం, నేను, పిల్లలు, మనస్సు, ఆశ్రమం, పని చేయడం ఎలా, మన కలయిక, మతము మరియు ఆధ్యాత్మికత, పురోగతి వంటి వివిధ అంశాలపై విస్తారమైన చర్చ జరిగింది. ఇందులో పాల్గొన్న సోదర, సోదరీమణుల ప్రతిస్పందన ఎంతో ఉత్తేజకరంగా ఉంది. ఇవి తమకు ఎంతగానో ఉపయోగపడతాయనే అభిప్రాయాన్ని వ్యక్తపరచారు. 'డైలీ రిఫ్లెక్షన్స్' ను ప్రతిరోజు చదవాలనే ఉత్సాహాన్ని ఈ కార్యక్రమం ద్వారా పొందినట్లు పాల్గొన్నవారు తెలియచేసారు.

## అభ్యాసీ శిక్షణా కార్యక్రమం

భారతదేశంలో వివిధ సెంటర్లలో ఈ అభ్యాసీ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. సహజమార్గ సాధన పట్ల అవగాహనను పొందటం, తమ తమ వ్యక్తిగత సాధనలో కలిగే సందేహాలను నివృత్తి చేసుకోడానికి ఉపయోగపడుతున్నాయని అభ్యాసీలు తెలియచేసారు. ధ్యానము, నిర్మలీకరణ, దశాదేశాలు, ప్రార్థన, నిరంతరస్మరణ వంటి అంశాలను ఈ కార్యక్రమంలో సవివరంగా నిర్వహిస్తారు. ప్రెజెంటేషన్ అనంతరం నిర్వహించే సందేహ నివృత్తి కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నది. క్రింద తెలిపిన కేంద్రాలలో ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న అభ్యాసీల ప్రతిస్పందన ఉత్తేజపరచేదిగా ఉంది. ఈ కార్యక్రమాలు తమలో సాధన పట్ల సరైన అవగాహనను, వైఖరిని పెంపొందించాయని, సాధనను తీవ్రతరంగా చేయడానికి ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. అభ్యాసీలందరికీ ఇటువంటి కార్యక్రమాలను సమయానుసారం నిర్వహించడం ద్వారా ఎంతో ఉపయోగం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తపరిచారు.



వల్సాడ



గుల్బర్గా



రాయ్ చూర



ముంబై

### వల్సాడ్, గుజరాత్

భారుచ్, సూరత్, నవ్ సారి, వాపి, ఖేడ్ గావ్, కిల్లాపర్ది, వల్సాడ్ సెంటర్ల నుండి ఇరవైనాలుగు మంది అభ్యాసీలు వల్సాడ్ ఆశ్రమంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమం గుజరాత్ లో నిర్వహించారు.

### గుల్బర్గా, నార్త్ కర్నాటక.

2011 జనవరి 2వ తేదీన గుల్బర్గా ఆశ్రమంలో సో॥ ప్రహ్లాద్ పక్నికర్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో నలభై మంది అభ్యాసీలు పాల్గొన్నారు.

### రాయ్ చూర్, నార్త్ కర్నాటక

సో॥ప్రహ్లాద్ ప్రక్నికర్, సో॥ నిజలింగప్ప జనవరి 9, 2011న నిర్వహించిన కార్యక్రమంలో నలభైమంది అభ్యాసీలు పాల్గొన్నారు.

### ఖర్ఘర్, నవీ ముంబై

సోదరి నందిత మాధూర్ గారు ఒక సోదరి అభ్యాసీ ఇంట్లో, పదిహేను మంది అభ్యాసీలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

### జోగేశ్వరి, ముంబై

సోదరి సునీత నిర్వహించిన కార్యక్రమంలో పదకొండు మంది అభ్యాసీలు పాల్గొన్నారు.

# వ్యాస రచన పోటి 2010 సర్టిఫికేట్ల వితరణ



పరమకుడి




అలహాబాద్



నహర్లగున్

'అఖిల భారత వ్యాస రచన పోటీలు' ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుంది. రాబోయే తరాలలో సహజమార్గ బీజాన్ని నాటడంతో పాటు, విశ్వప్రేమ ఆవశ్యకత, సోదరత్వము, వ్యక్తిగత మార్పు ద్వారా మానవ ఐక్యతను సాధించడం, జీవితం పట్ల సరైన పైఖరిని పెంపొందించడం, అందుకు అవసరమైన నైతికత, నిజాయితీ వంటి విలువలు పునాదులుగా పనిచేస్తాయనే అంశాలను ఈ పోటీల ద్వారా పిల్లలకు తెలియచేస్తారు. ఈ సంవత్సరం దాదాపు ఐదు లక్షల మంది పిల్లలు, యువత, 11,500 సంస్థలు, కాలేజీలు, స్కూళ్ళ నుండి, మూడు స్థాయిల్లో, క్రింద తెలిపిన అంశాలలో పోటీలలో పాల్గొన్నారు.

- ❖సౌశీల్యం జీవితాన్ని సంరక్షిస్తుంది.
- ❖స్వతంత్రం అంటే స్వేచ్ఛ కాదు, తమకు ఏది సరైనదో ఎన్నుకునే వివేకమే స్వతంత్రం అంటే.
- ❖కోరికనుండి నిర్దిష్టమైన అవసరానికి తేడా, పొందడం మరియు తయారవ్వడం కి గల తేడా

ఈ వ్యాసాలన్నింటినీ సరిచూసి విజేతలకు సర్టిఫికేట్లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమాలను ఆయా సెంటర్లలో నిర్వహించారు. వీటికి సంబంధిత పోటీదారులను వారి తల్లిదండ్రులను, టీచర్/లెక్చరర్లను ఆహ్వానించారు.

## మధ్యప్రదేశ్

జనవరి ఇరపై మూడవ తేదిన, ఓపెన్ హౌస్ కార్యక్రమంతో పాటు, మధ్యప్రదేశ్ జోన్ లోని విజేతలకు బహుమతి ప్రదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. బహుమతుల ప్రదానం అనంతరం ' జీవితంలో విలువల ప్రాముఖ్యత' అనే అంశం పై ఒక చిన్న ఉపన్యాసం ఇవ్వబడింది. చివరిగా సంస్థ గురించి, ఆధ్యాత్మికత గురించి వివరించారు. చాలా మంది సంస్థలో చేరడానికి ఉత్సాహం చూపించారు.

## అరుణాచల్ ప్రదేశ్

అరుణాచల్ ప్రదేశ్, షిల్లాంగ్, ఇంఫాల్, మణిపుర్, ప్రాంతాలలోని యాభై మూడు సంస్థలనుండి 350 మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. జనవరి 30వ తేదీన నహర్లాగున్ లో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలుగా 150 మంది పాల్గొన్నారు. జోనల్ లెవల్, స్కూల్ లెవెల్ సర్టిఫికెట్లు విజేతలకు అందజేసారు. మాస్టర్ గారి వీడియో (మెసేజ్ టు యూత్, 16 జనవరి, 2009, దుబాయ్) ప్రదర్శించారు. జోనల్ లెవెల్ విజేతలను తమ అనుభవాలను పంచుకోవలసిందిగా కోరారు.

## తమిళనాడు

ఇక్కడ ఫిబ్రవరి ఐదవ తేదీన, గుడలూర్ లోని, సెయింట్ థామస్ హై స్కూల్ నందు ఈ పోటీ నిర్వహించారు. చాలా దూరంలో ఉండే గుడలూర్ వంటి గ్రామంలో ఈ పోటీని నిర్వహించడం ద్వారా పాల్గొన్నవారందరూ అమితానందాన్ని వ్యక్తపరచారు.

ఆరవ తేదీన ఊటీలో వంద మందికి ఈ పోటీని నిర్వహించారు. రెండు చోట్లా సో॥ విశ్వనాథ (జోన్ ఇంఛార్జ్), సో॥ యమ్.యమ్. ధనమూర్తి సహజమార్గం గురించి ఉపన్యసించారు. కొన్ని స్కూళ్ళ ప్రిన్సిపాళ్ళు, విజేతలు తమ అనుభూతులను, అనుభవాలను పంచుకున్నారు.

అవినాషి సెంటర్లోని పులియంపట్టి లో, ఫిబ్రవరి పదమూడవ తేదీన ఇరపై స్కూళ్ళనుండి ఇరపై మంది విజేతలను ఎంపిక చేసారు. ఈ కార్యక్రమానికి అరపై మందిని ఆహ్వానించారు. ఇటువంటి వ్యాసరచన పోటీల ద్వారా పిల్లల్లో అవసరమైన లక్షణాలను పెంపొందించడానికి సంస్థ చేస్తున్న కృషిని సో॥ విశ్వనాథ గారు వివరించారు. ఈనాటి ఒత్తిడితో కూడిన ప్రపంచంలో ధ్యానం ఆవశ్యకతను సో. శేష మణికండన్ వివరించారు.

ఫిబ్రవరి ఆరవ తేదీన, పరమకుడి సెంటర్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు తొమ్మిది స్కూళ్ళు, రెండు కాలేజీల నుండి, అన్ని విభాగాలలో పధ్నాలుగు మంది విజేతలను ఎంపిక చేసి బహుమతులను అందించారు.

సో॥ కణ్ణన్ మరియు సో॥ మురుగన్, సౌశీల్య నిర్మాణానికి ఇటువంటి వ్యాస రచన పోటీల ప్రాముఖ్యతను వివరించారు. సహజమార్గ సాధన, భౌతిక, ఆధ్యాత్మిక జీవనంలో దాని వలన కలిగే లాభాలు వంటి అంశాలపై సంభాషణలు జరిగాయి. సహజమార్గ సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలను టీచర్లకు అందజేసారు. కొందరు టీచర్లు, విజేతలు తమ తమ అనుభవాలను పంచుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్

ఫిబ్రవరి ఆరవ తేదీన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 500 మంది




ఊటి



అవినాషీ



ఇండోర్



టిన్సుకియా


హైదరాబాద్


రాంచి

విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్స్, ప్రొఫెసర్లు, వివిధ సంస్థల లెక్చరర్లు విశాఖపట్నంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పోటీలలో 10,000 మంది పాల్గొంటే అందులో 160 మంది విజేతలుగా నిలిచారు.

సెంటర్ ఇంచార్జ్ సో॥ గోపాల్ రావు, ప్రిఫెక్టులు సో॥ వి.ఆర్.ఎస్.ఎన్ శర్మ, సో॥ పి.వి.జి.కె. మూర్తిలు ఆధ్యాత్మికత యొక్క ఆవశ్యకత, ప్రజలలో ఆధ్యాత్మికత పట్ల అవగాహనను పెంచడం, సౌశీల్య నిర్మాణం, మానవతా విలువలు, విలువల ఆధారంగా గల విద్య. ఈ జోన్ నుండి తొమ్మిది మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచారు.

ఫిబ్రవరి ఆరవ తేదీన ఈ కార్యక్రమాన్ని హైదరాబాదులోని, తూముకుంటలో నిర్వహించారు. దాదాపు 250 సంస్థల నుండి, 4000 మంది విద్యార్దులు ఈ పోటీలలో పాల్గొన్నారు. సోదరి మధుమతి స్వాగతోపన్యాసం ఇచ్చారు. సో॥ అనంత్( జోన్ ఇంఛార్జ్), సో॥ శ్రీనివాసరావు(సెంటర్ ఇంఛార్జ్) మరియు యునైటెడ్ నేషన్స్ నుండి వచ్చిన డా॥ కమల్ రాజ్ లు బహుమతులు, సర్టిఫికేట్లు ప్రదానం చేసారు. స్కూలు, జోనల్ మరియు జాతీయ స్థాయి విజేతలు ఇందులో పాల్గొన్నారు. గీతాంజలి దేవశ్రీ స్కూల్ నుండి నవనీత్ కృష్ణన్ మొదటి విభాగంలో జాతీయ స్థాయిలో రెండవ విజేతగా నిలిచాడు. సహజమార్గం గురించి అతిథులకు వివరించడానికి ఒక హెల్ ్ప డెస్క్ రోజంతా నిర్వహించారు.

## రాంచి

జోనల్ లెవెల్ బహుమతులు మరియు సర్టిఫికెట్లను దాదాపు ముప్పై మంది పిల్లలకు రోటరీ హాలులో, జార్ఖండ్ సెంట్రల్ యూనివర్సిటి రిజిస్ట్రార్ అయిన డా. శ్యాం నరేన్ ద్వారా ప్రదానం చేసారు. ఈ పోటీ ముఖ్యోద్దేశాన్ని సో॥ మనోజ్ తివారి వివరించారు. వివిధ స్కూల్స్ నుండి వచ్చిన పోటీదారులు ఈ కార్యక్రమానికి తాము ఏ విధంగా తయారయ్యింది, పోటీ తరువాత జీవితం, గమ్యం పట్ల వారి అవగాహన ఏవిధంగా మార్పుచెందింది వివరించారు.

ముఖ్య అతిథి అయిన డా॥ శ్యాం నరేన్ జీవితాన్ని సౌశీల్యం ఎలా సంరక్షిస్తుందో వివరించారు. జీవితాన్ని అర్థవంతం చేసుకోవడంలో స్వేచ్ఛ యొక్క అసలైన అర్థాన్ని తెలుసుకుని జీవితాన్ని మలచుకోవాలని వివరించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థి తల్లి శ్రీమతి శశి, సంస్థ పనిని మెచ్చుకున్నారు, శ్రీ అలోక్, ఉపాధ్యాయుడు కూడా ఈ పోటీని నిర్వహించినందుకు సంస్థకు ధన్యవాదాలు తెలియచేసారు.

## అస్సాం

గౌహాటిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎనభై నాలుగు మంది విద్యార్దులు, తల్లిదండ్రులు, టీచర్లు పాల్గొన్నారు. సో॥ పరిజిత్ ఫుఖాన్ (సెంటర్ ఇంచార్జ్) సంస్థ గురించి ప్రసంగించారు. మనస్సును క్రమబద్ధీకరించుట, హృదయంపై ధ్యానం చేయడం ప్రాముఖ్యత గురించి సో॥ అశోక్ సేన్ గుప్త ప్రసంగించారు. యునైటెడ్ నేషన్స్ మరియు శ్రీ రామచంద్రా మిషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం వలన విశ్వ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి చేస్తున్న కృషిని, విలువల ఆధారంగా జరిగే కార్యక్రమాలను వివరించారు. ఈ ప్రసంగం విద్యార్థులను, తల్లిదండ్రులను, టీచర్లను ధ్యానం, ఆధ్యాత్మికత పట్ల లోతైన చర్చలు జరిగాయి.

భోజన సమయంలో అతిథులు చాలా విషయాలను చర్చించారు. వారి సందేహాలను ప్రిఫెక్టులు సీనియర్ అభ్యాసీలు నివృత్తి చేసారు.

టిన్సుకియా ఆశ్రమంలో, ఫిబ్రవరి రెండవ తేదీన, దాదాపు అరవై మంది విద్యార్థులు, టీచర్లు, ప్రిన్సిపాల్స్, గార్డియన్స్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సెంటర్ ఇంఛార్జ్ సో॥ కైలాస్ అగర్వాల్, సో॥ అశోక్ సేన్ గుప్త (గౌహాటి) గార్లు సంస్థ విశ్వవ్యాపక కార్యక్రమాలను వివరించారు. విద్యార్థి జీవితంలో ధ్యానం ఆవశ్యకతను వివరించారు, దానితో పాటు వి.బియస్.ఇ. కార్యక్రమాలు నిర్వహించారు. ఇవి అతిథులను ఎంతగానో అలరించాయి.

## వెస్ట్ బెంగాల్

కలకత్తాలోని బాబూజీ మెమోరియల్ ఆశ్రమంలో జనవరి 23 న ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భవానిపూర్ గుజరాతీ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు శ్రీ మంగళ్ సాంఘవి గారు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ప్రముఖ విద్యావేత్త, డిప్యూటీ ఎడిటర్-టైమ్స్ ఆఫ్ ఇండియా గౌరవ అతిధి కేశవ్ ప్రధాన్ విచ్చేశారు.

డార్జిలింగ్, సిలిగురి, రాణిగంజ్ లనుండి ఈ సంవత్సరం ఈ జోన్ లో నలభై ఐదు సంస్థల నుండి పోటీలో పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానానికి యాభై మంది విజేతలు, ఎనభై మంది టీచర్లు మరియు తల్లిదండ్రులు హాజరయ్యారు. ముఖ్య అతిథి కేశవ్ ప్రధాన్ గారి ఉపన్యాసం సందేశాత్మకంగా, ఆలోచింపచేసేదిగా నిలిచింది. దీని తరువాత సో॥ రిషబ్ కోఠారి శ్రీరామ చంద్రా మిషన్, యునైటెడ్ నేషన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమ లక్ష్యాలను వివరించారు.

హుయిషా గసేరివాల్ ( లోరెటో హౌస్, మొదటి విభాగంలో మొదటి విజేత), ఇప్సితా దాస్ గుప్త ( రెండవ విభాగంలో రెండవ విజేత) లు కలకత్తా నుండి ఎంపికయ్యారు. విజేతలందరికీ సర్టిఫికెట్లతో పాటు వారికి" యువత: వాగ్దానానికి,కృషికి తగిన తరుణం" అనే పుస్తకాన్ని బహూకరించారు.

ఆశ్రమంలోని ఆధ్యాత్మిక వాతావరణం అందరిలోనూ ఆత్మ విశ్లేషణను రేకెత్తించి, సంస్థ గురించి, దాని కార్యకలాపాల గురించి తెలుసుకునేలా చేసింది. చాలామంది బుక్ స్టాల్ కు వెళ్ళి పుస్తకాలను చూసి, సాధన గురించి తెలుసుకున్నారు.

విద్యార్థుల, తల్లిదండ్రుల కుటుంబాలు ఈ బహుమతులను తీసుకెళ్ళడం కంటే, ఆ వాతావరణంలో వికసించిన వారి ముఖారవిందాలను చూస్తే, వారందరి హృదయాంతరాల్లో ఆధ్యాత్మికాలోచనలు మొలకెత్తడం మరింత ఆనందాన్ని కలిగిస్తుంది.

For Private Circulation Only

సంచిక 4, సంపుటి 2 మార్చి 2011

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్

# కాంతి కేంద్రాలు

## జైపూర్, జోనల్ ఆశ్రమం





రాజస్థాన్ కు జోనల్ ఆశ్రమమైన జైపూర్ ఆశ్రమము చారిత్రాత్మకమైన రాజస్థానుకు ప్రధాన పట్టణం. ఇది జైపూర్ – అజ్మీర్ హైవేకు దగ్గరగా, సిటీ సెంటర్కు 19 కిలో మీటర్లు, ఎయిర్ పోర్ట్ కు 23 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఆగష్టు 2002 లో తీసున్న ఈ స్థలం పది ఎకరాల విస్తీర్ణంలో ఉంది. పక్కనే ఇరపై ఒక్క ఎకరాల స్థలంలో "Master Creation" అనే పేరుతో అభ్యాసీల గృహ సముదాయం కూడా ఉంది.

మాస్టర్గారు అక్టోబర్ 27, 2002 లో ఈ స్థలాన్ని సందర్శనలలో వచ్చినప్పుడు ఒక ధ్యాన మందిరాన్ని, కిచెన్, ఆఫీస్ మరియూ మాస్టర్ గారికి కాటేజీ పెదురుతో నిర్మించారు. తదుపరి ఆయన సందర్శనలలో ఆశ్రమ నిర్మాణం, అభ్యాసీల కాలని నిర్మాణానికి ప్రణాళికలు రూపుదిద్దుకున్నాయి. వారి ఆదేశానుసారం ఆశ్రమం రాజస్థానీ వాస్తునిర్మాణ రీతిగా నిర్మించారు.

మే 17, 2009 మాస్టర్ ఆశ్రమానికి శంకుస్థాపన చేయగా అభ్యాసీ వలంటీర్ల సంపూర్ణ సహకారంతో ఆశ్రమ నిర్మాణం పదిహేను నెలలలో పూర్తయ్యింది. జూలై 30, 2010న తన గురుదేవులు పూజ్య బాబూజీ మహరాజ్ కు అంకితమిస్తూ ఈ జోనల్ ఆశ్రమాన్ని మాస్టర్ ప్రారంభించారు. ఈ సంధర్భంలో రాజస్థాన్, చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి అనేక మంది అభ్యాసీలు ఈ వేడుకకు హాజరయ్యారు. ఆ రోజు మాస్టర్ ప్రసంగిస్తూ, రాజస్థాన్ తనకిష్టమైన ప్రదేశాలలో ఒకటని అన్నారు. శరణాగతి పొందినప్పుడు ప్రకృతి ఆశీస్సులన్నీ మనతో ఉంటాయని ఆయన వ్యక్తపరచారు.

పదివేల చదరపు అడుగుల వైశాల్యంతో ఆశ్రమం చక్కటి ప్రణాళికతో నిర్మించారు. మాస్టర్ ఆఫీస్ అరవైమూడు చదరపు అడుగుల విస్తీర్ణంతో, డార్మిటరీలు మూడు వందల మందికిపైగా వసతి కలిగించేందుకు వీలుగా నిర్మించారు. ఆశ్రమ ఆఫీస్లు బేస్ మెంట్లో ఉన్నది. వివిధ రకాల చెట్లు పూల మొక్కలతో ఆశ్రమాన్ని అందంగా తీర్చి దిద్దారు.

ప్రశాంతమైన, దివ్యమైన ఆశ్రమ వాతావరణము అభ్యాసీల కార్యకలాపాలను మరింత ప్రోత్సహించేవిధంగా ఉంది. విభిన్నమైన శిక్షణా కార్యక్రమాలు, VBSE కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు, పిల్లల, యువత కార్యక్రమాలు, ఓపెన్ హౌస్ సమావేశాలు, గ్రూప్ డిస్కషన్లు, మొదలైనవి ఇక్కడ సంవత్సరమంతటా నిర్వహించబడుతుంటాయి.

అభ్యాసీలందరకూ మిషన్ కొరకు పనిచేస్తూ ఆయన కోరుకున్న విధంగా తయారవ్వడానికి అవకాశాన్ని అందిస్తున్న ఈ "కాంతి కేంద్రం" కేవలం మాస్టర్ దివ్యానుగ్రహమే.









To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org
© 2011 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.